క్లుప్తంగా

ఘనంగా రథసప్తమి వేడుకలు



స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులు

అవుకు: మండల పరిధిలోని శివవరంలోని శ్రీ సూర్య నారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగా యి. అతిపురాతన దేవాలయం కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి ఇతర జిల్లాల నుంచి సైతం భక్తులు తరలి వచ్చారు. వేకువజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి



విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్ర తినిపిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మాజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలాజీ, మోడల్ స్కూల్ వార్డెన్ పార్వతి, ఎంపీహెచ్ఓ రమేష్, హెల్త్ కేర్ పర్సన్ స్లీవా, ఏఎన్ఎం గ్రేసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ



అల్పాహారం రుచి చూస్తున్న అధికారి నరసయ్య

సంజామల: మండల కేంద్రం సంజామలలోని బీసీ హాస్టను శుక్రవారం ఉదయం బీసీ సంక్షేమ సహాయ అధికారి నరసయ్య తనిఖీ చేశారు. అల్పాహారం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. క్రమ శిక్షణతో చదువుకోవాలని ఈ సదర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సంజమల వసతి గృహం అధికారి మునిరాజు పాల్గొన్నారు.

చట్టాన్ని ఉల్లంగిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న సీఐ చయచంద్ర

సంజామల: గ్రామంలో చట్టాన్ని ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని కోవెలకుంట్ల సీఐ జయ చంద్ర హెచ్చరించారు. మండల పరిధిలోని కానాల గ్రామంలో శుక్రవారం ఎస్ఐ రమేష్ రెడ్డితో కలిసి సీఐ జయచంద్ర ప్రజలతో సమావేశమయ్యారు. సీఐ మాట్లడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఏ మాత్రం అల్లర్లకు పాల్పడినా, ఓటర్లను ఇబ్బంది పెట్టినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రెస్ క్లబ్ నిర్మాణానికి భూమి పూజ



చైర్మన్ రాజేష్‌ను సన్మానిస్తున్న పాత్రికేయులు

డోన్ టౌన్ : పట్టణంలోని పాత బస్టాండ్‌లో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను పాత్రికేయులు సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, గోల్ల వెంకట్రాముడు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

బనగానపల్లె రూరల్ : మండలంలోని విఠలాపురం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పెన్ను, నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. హెచ్ఎం లలితమ్మ, గ్రామస్తులు సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, రాజు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. వలంటీర్ల సేవలను ఇతర రాష్ట్రాలు సైతం అభినందిస్తున్నాయని గుర్తు చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలోని పొదుపు భవనంలో శుక్రవారం ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన నిర్వహించిన నిర్వహించిన వలంటర్లకు వందనం కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవా వజ్ర అవార్డుకు వలంటీర్ రేణుకాదేవి, సేవారత్నకు వలంటీర్లు నియాజ్ ఉశేన్‌బేగ్, బోయ మౌలాలి, ఉప్పు లక్ష్మీదేవి, సాదుల జనార్ధన్‌రెడ్డి, రామాంజనేయులు, 570 మంది వలంటీర్లు సేవా మిత్ర అవార్డుకు ఎంపికయ్యారు. వీరిని ఎమ్మెల్యే కాటసాని శాలువాతో సత్కరించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలందించిన వలంటీర్లకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. సేవా వజ్రా అవార్డు గ్రహీతకు కింద ఎంపికైన వారికి రూ.45వేలు, సేవా రత్నకు ఎంపికైన వారకి రూ.30వేలు, సేవా మిత్రకు ఎంపికైన వారికి రూ.15వేలు అందజేస్తున్నామన్నారు. వలంటీర్ వ్యవస్థ ఉన్నందునే అర్హుందరికీ సంక్షేమ పథకాలు అందజేసి న్యాయం చేయగలిగామన్నారు. ఇంత వరకు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా రూ.2.53లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా జమ అయినట్లు పేర్కొన్నారు. వలంటీర్లు తమ పరిధిలోని 50–100 కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ ప్రజల మన్నలను పొందుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వలంటీర్ల ద్వారా ప్రజలకు లభిస్తున్న సేవలను చూసి చంద్రబాబుతో పాటు టీడీపీ నాయకులు వలంటరీ వ్యవస్థను విమర్శించడంపై ఎమ్మెల్యే కాటసాని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్న 14 సంవత్సరాల కాలంలో ఈ విధమైన సంక్షేమ పథకాలు ఒక్కటైన అమలు పరచార అని ప్రశ్నించారు. చంద్రబాబు ఒక వైపు పవన్ కళ్యాణ్‌ను మరో వైపు షర్మిలను వెనుక వైపు మోదీని ఉంచుకొని డ్రామాలు అడుతున్నారని, ఈ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని ఎద్దేవా చేశారు. కార్యక్రమం లో ఎంపీపీ మానసవీణ, వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి, పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ, కుర్ణి కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామల దేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అనిల్, నాయకులు సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, బండి బ్రహ్మానందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తులసిరెడ్డి, రామసుబ్బారెడ్డి, మాదవరెడ్డి, కాటసాని రామకృష్ణారెడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, మోహన్‌బాబు, సురేష్, నారాయణ, వెంకట్రామిరెడ్డి, శివరామిరెడ్డి, చిన్నపురెడ్డి, పుల్లయ్య, ఈశ్వర్‌నాయక్, ఈఓ ఖలీల్, మండల ఏఈ మహేష్, ఈఓఆర్డీ గురుప్రసాద్ గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



బనగానపల్లె : వలంటీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వలంటీర్ల సేవలు అభినందనీయం



బేతంచెర్ల : వలంటీర్లను సత్కరించిన దృశ్యం

బేతంచెర్ల: వలంటీర్ల సేవలు అభినందనీయమని, దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలి, ఖాజా హుసేన్, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని షాదిఖానలో ఎంపీడీఓ రవి ప్రసాద్, ఈఓఆర్డీ వెంకట రంగనాయక్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎం,పేండేకల్లు గ్రామానికి చెందిన చంద్ర నాయుడు సేవా వజ్ర, సీతారామాపురం గ్రామానికి చెందిన గౌతమి, కొలుముల పల్లె గ్రామానికి చెందిన జయంతికి సేవా రత్న, 257 మందికి సేవా మిత్ర అవార్డులను వారు ప్రదానం చేసి శాలువాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ అర్హతనే ప్రమాణికంగా తీసుకొని ఎవ్వరి సిఫారసు లేకుండా గ్రామ సచివాలయాలు, వలంటర్లీ ద్వారా సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరవేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజు, దస్తగిరి, సురేంద్రనాథ్‌రెడ్డి, చందు రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, సర్పంచ్‌లు చిన్న మద్దమ్మ, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, ఎంపీటీసీలు ఇందిర, మరియమ్మ పాల్గొన్నారు.

సేవా వజ్ర అవార్డు రావడం సంతోషంగా ఉంది



నేను డిగ్రీ బీఎస్సీ పూర్తి చేశాను. ప్రభుత్వం గ్రామ సచివాలయాల ద్వారా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసే క్రమంలో నేను ఎంపికయ్యాను. వలంటీర్‌గా సేవలు అందిచడం చాలా సంతోషంగా ఉంది. మారు మూల గ్రామంలో నేను ప్రజలకు అందించే సేవలను గుర్తించి ప్రభుత్వం సేవా వజ్ర అవార్డు అందజేయడం చాలా సంతోషంగా ఉంది.

– చంద్ర నాయుడు,
ఎం.పేండేకల్లు గ్రామ వలంటీర్

నేడు శివాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



పునర్నిర్మించనున్న పురాతన శివాలయం

డోన్ టౌన్: మండలంలోని వెంకటాపురంలో పురాతన శివాలయ స్థానంలో నూతన ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భూమి పూజ చేస్తారని గ్రామపెద్దలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కల్లూరు రాజేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. దేవదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో సర్వశ్రేయ నిధి నుండి రూ. 1 కోటి, మ్యాచింగ్ కాంట్రిభూషన్ రూ.25 లక్షలు మొత్తంరూ.1.25 కోట్లతో నూతన దేవాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి మంత్రి బుగ్గన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బనగానపల్లె : మండల కేంద్రం బనగానపల్లెతో పాటు పాతపాడు, పసుపల గ్రామాల్లోని సబ్ స్టేషన్లలో మరమ్మత్తులు చేపడుతన్నందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ పరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రజలు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

డోన్ టౌన్ : డోన్ 132 కేవీ సబ్ స్టేషన్‌లో మరమత్తుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఇండస్ట్రీయల్, పేరంటాలమ్మ గుడి సబ్ స్టేషన్లతో పాటు యు.కొత్తపల్లె, మల్యాల, దేవరబండ, గుండాల, జగదుర్తి, కొచ్చెర్వు సబ్ స్టేషన్లు, బేతంచెర్ల మండలం రంగాపురం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కరెంటు సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

19న మండల మీట్

కొలిమిగుండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 19న ఎంపీపీ కారపాకుల నాగవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాయికృష్ణ శుక్రవారం తెలిపారు. విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి హామీ తదితర అంశాలపై సమీక్ష జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలతో తప్పక హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ మెంబర్ పాల్గొనాలని తెలిపారు.

కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ మిషన్ ప్రారంభం

కోవెలకుంట్ల: స్థానిక సాయిరాం వీవోలోని హర్షిక్ స్వయం సహాయక సంఘం సభ్యురాలు ఈశ్వరమ్మకు పీఎంఈజీపీ కింద ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ద్వారా అందజేసిన కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ మిషన్‌ను వైకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్ శుక్రవారం ప్రారంభిచారు. యూనిట్ కాస్ట్ రూ.5.25లక్షలు కాగా సబ్సిడీ రూ. 1.80లక్షలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా బ్యాంక్ లింకేజ్ కోఆర్డీనేటర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

డోన్ టౌన్ : విద్యా హక్కు చట్టం ప్రకారం 2024–2025 విద్యా సంవత్సరానికి అనాథలు,హెచ్ఐవీ బాధితుల పిల్లలు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, ఓసీ వర్గాల పిల్లలకు వారి నివాస ప్రాంత సమీపంలోని అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ఉచిత ప్రవేశం కోరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి 25 శాతం కోటా కింద ప్రవేశం కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ–సమగ్ర శిక్షా శాఖ ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల ఆధార్‌కార్డు ద్వారా htt p://c-r-e.a p.gov.i వెబ్ సైట్‌లో రిజిష్టరు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత గ్రామ సచివాలయం, మండల విద్యాధికారి కార్యాలయం, పాఠశాల నుండి ఈ నెల 23 నుండి మార్చి 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు.

చౌడేశ్వరిదేవికి పల్లకీ సేవ

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన చౌడేశ్వరిదేవి అమ్మవారికి శుక్రవారం పల్లకీ సేవా ఘనంగా జరిగింది. ఉదయం ఈఓ రామానుజన్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పల్లకీ సేవను సంప్రదాయబద్ధంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం

డోన్: అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధం బహిరంగ సభకు తరలివెళ్లి విజయవంతం చేద్దామని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎద్దుల రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం వారు మాట్లాడుతూ సిద్ధం సభకు ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. గ్రామాల నుండి రాప్తాడుకు వెళ్లే వాహనాలకు ప్యాపిలి మండలం పోదొడ్డి వద్ద మధ్యాహ్న భోజనం, తిరుగు ప్రయాణంలో రాత్రి కూడా ఏర్పాటు చేశామన్నారు.

పట్టణం నుంచి వాహనాలు

రాప్తాడు నిర్వహించే సిద్ధం బహిరంగా సభకు వెళ్లేందుకు పట్టణంలోని 16 సచివాలయాల పరిధి నుంచి 50 ప్రత్యేక వాహనాలతో పాటు 16 బస్సులు ఏర్పాటు చేశామని, కార్యకర్తలు ఇబ్బంది పడొద్దని వారు చెప్పారు. ఈ బస్సులన్నీ స్థానిక రైల్వేస్టేషన్ వద్ద నుండి ఉదయం 10 గంటలకు బయలు దేరతాయని, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దినేష్‌గౌడ్, గుమ్మకొండ సుధాకర్‌రెడ్డి, డీలర్ కృష్ణ, కొచ్చెర్వు మధురెడ్డి, రామదుర్గం నాగన్న, మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొరపల్లె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టీడీపీని వీడి 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: ప్రజా సంక్షేమంతో పాటు మెరుగైన అభివృద్ధి, సమర్థవంతమైన పాలన కోసం వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన సైదు పెద్ద మద్దయ్య, చిన్న మద్దయ్య, బాలరాజు, మధుమోహన్, గోవర్ధన్, శ్రీనువాసులు తదితరులకు మంత్రి వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుందర్ రాజు, శ్రీనువాసులు, రమేష్, మురళీ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

డోన్ టౌన్ : జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ రామకృష్ణ అన్నారు. స్థానిక డీఈ కార్యాలయంలో శుక్రవారం ఇళ్ల నిర్మాణాలపై అధికారులు, సచివాలయం సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. సచివాలయాల పరిధిలో మంజూరైన గృహాలు, నిర్మాణాలు ప్రారంభించిన ఇళ్ల సంఖ్య, పూర్తయిన వాటి వివరాలపై పీడీ ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడిని వ్యకిత గతంగా కలుసుకొని త్వరిత గతిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేసేలా ప్రోత్సాహించాలన్నారు. నిర్మాణాలు ప్రారంభించిన వారికి నిర్మాణ స్థాయి మేరకు ప్రతివారం బిల్లులు చెల్లిస్తామన్నారు. ఇసుక, ఇనుప కడ్డీలు, సిమెంట్ పూర్తి స్థాయిలో అందుబాటు ఉన్నాయన్న ఈ విషయాలను లబ్ధిదారులకు వివరించి గృహాలు నిర్మించుకునే ప్రోత్సాహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఈఈ రాజశేఖర్, ఏఈలు నాగభూషణం, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ రామకృష్ణ

ముగిసిన క్రికెట్ పోటీలు

బనగానపల్లె : స్థానిక ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి పెద్ద కుమారుడు దివంగత కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటవ తేదీ నుంచి నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. విజేత జట్లకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబులరెడ్డి బహుమతులు అందజేశారు. మొదటి, రెండవ, మూడవ, నాల్గవ స్థానాల్లో అంకిరెడ్డిపల్లె జట్టు, అఖిల్ టీం, గేమ్ ఛేంజర్ టీం, జ్వాలాపురం జట్టు కైవసం చేసుకున్నాయి. ఈ జట్లకు వరుసగా రూ. లక్ష, రూ.50వేలు, రూ.20వేలు, రూ.10వేలు చొప్పున కాటసాని ఓబులరెడ్డి నగదు అందజేశారు. టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు సుదర్శన్‌రెడ్డి, కోనేటి దుర్గాప్రసాద్, అత్తార్ అఖిల్‌హుస్సేన్, నీలిశివకృష్ణ, కమర్ అబ్బాస్ హుస్సేన్, శ్రీకాంత్, పక్కిరా, ఏసేప్‌లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట మైనార్టీ సెల్ కార్యదర్శి అత్తార్ జాహెద్ హుస్సేన్, నాయకులు అబ్దుల్‌ఫైజ్, నజీర్, కృష్ణారెడ్డి, రహీమాను, జస్వంత్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి అందజేస్తున్న కాటసాని ఓబులరెడ్డి

విద్యతో ఉజ్వల భవిష్యత్తు



తరగతి గదిని పరిశీలిస్తున్న డీఈఓ సుధాకర్‌రెడ్డి

సంజామల: విద్యతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, క్రమశిక్షణతో చదువుకోవానలి ని డీఈఓ సుధాకర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని పేరుసోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈఓ తనిఖీ చేశారు. డీఈఓ మాట్లడుతూ పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉతీర్ణత సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

నేడు వలంటీర్లకు సన్మానం

సంజామల: మండల పరిధిలోని గిద్దలూరు సాయి ఫంక్షన్ హాల్‌లో శనివారం వలంటీర్ల సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వలంటీర్లను సన్మానిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, వలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

ముగిసిన ప్రాక్టికల్ పరీక్షలు

అవుకు: మండల కేంద్రం అవుకు సమీపానున్న ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు వృత్తి విద్య ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం ముగిశాయి. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ప్రాక్టికల్ పరీక్షలు ఆదర్శ పాఠశాలలోనే నిర్వహించామని ప్రిన్సిపల్ హెమీమా తెలిపారు. పరీక్షలకు 45 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం ఉమామహేశ్వరస్వామి ఆలయంలో మార్చి 7నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల పోస్టర్లను శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆవిష్కరించారు. ఐదు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా వారు ఆలయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోటబుచ్చిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని సోదరులు కాటసాని ప్రసాదరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, ఉమామహేశ్వరస్వామి నిత్యన్నదాన సంస్థ నిర్వహకులు మల్కిరెడ్డి దస్తగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్వరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పాలన చూసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని వెంకటాపురంలో రూ.43.60లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.50లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.55లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. అలాగే యాగంటి క్షేత్రంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ ఆవరణలో రూ.2.20 కోట్ల పూర్తి చేసిన సీసీ రోడ్లు, డ్రైయిన్స్, సైడ్‌వాల్స్, సెంట్రల్‌లైటింగ్ సిస్టం, కల్యాణ కట్ట తదితర అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక టీడీపీ నాయకులు అసత్యారోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లోనూ టీడీపీకి గుణపాఠం చెబుతారన్నారు. యాగంటి క్షేత్రంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి చేశామని చెప్పారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాల్సివుందని, వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి చంద్రబాబు భయపడుతున్నాడని, అందుకే పొత్తులకు వెంపర్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, నిత్యాన్నదాన సంస్థ నిర్వాహకులు దస్తగిరిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బిడదల చంద్రశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, తిరుపాల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు గఢంశెట్టివేనుగోపాల్, యాగంటి ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటాపురం సర్పంచ్ టీ శ్రీహరిత, గ్రామ వ్యవసాయసలహా మండలి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



యాంగంటి క్షేత్రంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి